జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 16 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 9



## సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు సంపూర్ణంగా కృషిచేస్తా...

**ఎమ్మెల్యే రాగమయి.**



- ఉద్యమకారులతోనే సియంకు వినతిపత్రం ఇప్పిస్తా.

**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజాజ్యోతి):** సత్తుపల్లి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో తమవంతు ప్రయత్నం చేస్తున్నామని

మిగతా 2 లో...





- 16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డు లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని,స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం,అసమానతలు,అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు.70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దులపల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో

మిగతా 2 లో...





## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం.

2 లో...

## నేటి స్వాతంత్ర్య సంబురం, వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలి
- ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయం ప్రతి ఒక్క అధికారి పనిచేయాలి
- కలెక్టర్ క్యాంపు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్.



2 లో...

## సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు సంపూర్ణంగా కృషిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి...)

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం కలసిన జిల్లా సాధన ఉద్యమకారులు ప్రత్యేక జిల్లా ఏర్పాటు విషయం ప్రస్తావించారు.పత్రికలలో వచ్చిన జిల్లాల మార్పులు–చేర్పుల వార్తలను ప్రస్తావించారు.వివిధ సంఘాలు, ప్రజల సహకారంతో జరిగిన 129రోజుల సత్తుపల్లి జిల్లా సాధన రిలే దీక్షలు,ఆమరణ దీక్షల వివరాలు, 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు గుర్తుచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉద్యమకారులతో మాట్లాడుతూ, ఇప్పటికే తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడినట్లు తెలిపారు.అవసరమైతే జిల్లా సాధన ఉద్యమకారులతోనే ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇప్పిస్తామని అన్నారు. మళ్ళీ ఒకసారి ఉద్యమకారులతో మాట్లాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల తరపున కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు పింగిలి సామ్యేలు,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, ఉద్యోగుల తరపున మధుసూదన రాజు తదితరులు ఉన్నారు.

## నేటి స్వాతంత్ర్య సంబురం, వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం ఎంతో మంది త్యాగాలతో స్వాతంత్ర్యం సాధించుకున్నామని,ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం జుబ్లీపురాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు కలెక్టర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాగణంలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేటి స్వాతంత్ర్య సంబురం వెలకట్టలేని వీరుల త్యాగాల రూపమని, అలుపెరుగని పోరాటాల ఫలితమని అన్నారు.బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశ విముక్తి కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిప్యూటీ జడ్పీ సీఈవో నాగ పద్మజ, పీఆర్ ఎస్ఇ వెంకటరెడ్డి, పీఆర్ డిఇ మహేష్ బాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలను అందించిన క్రీడల అధికారులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకలలో భాగంగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలోని తుంబూరు సునీల్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి, ఆర్. ఉదయ్ కుమార్,మేనేజర్,ఎండీ.గౌస్,అథ్లెటిక్ కోచ్ ల కు 2025 వ సం.లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను మెరిట్ అవార్డ్ లను అందుకున్న అధికారులు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన





(మొదటి పేజీ తరువాయి...)

మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సిడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర,సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్,పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు.పాలేరు,సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యో గాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా,గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని,శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం,మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగు నీటి వసతి కల్పించబడుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని,మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు.ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లెయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని,మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు.2025-26 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 2025-26లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణం లోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని,జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని ,వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు.పాలేరు లేక్ వద్ద బోటింగ్,క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నామని అన్నారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు.దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజిఎస్. డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం.,జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వైరా మండలం గండుగులపాడు గ్రామానికి చెందిన 19మంది హమాలీ లబ్ధిదారులకు ఒక్కొక్కటి 47 వేల విలువ గల 19 మోటర్సైజ్డ్ హమాలీ రిక్షాలు మొత్తం 8.93 లక్షల విలువ గలవి వంద శాతం సబ్సిడీతో డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ,వ్యవసాయ, వైద్య ఆరోగ్య,గ్రామీణాభి వృద్ధి సంస్థ, అటవీ, స్త్రీ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, నగరపాలక సంస్థ ద్వారా మెప్మా ఉత్పత్తులు,నీటి పారుదల, పశు సంవర్ధక శాఖలు, ఆర్టీసీ, హౌసింగ్, చేనేత జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ.ఎ.పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు,అధికారులు, పాల్గొన్నారు.

# మురిసిన మువ్వన్నెల జెండా.... హాజరైన ఎమ్మెల్యే రాగమయి

► వాడవాడలా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి).** ఎందరో మహానుభావులు వారి త్యాగ ఫలితాలతోనే, ఈరోజు భారతదేశంలో ప్రజలందరూ స్వేచ్ఛ స్వతంత్రంతో జీవిస్తున్నారంటే, ఆ మహానుభావుల త్యాగ ఫలితమే ఈరోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలు అని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పట్టణ, మండలాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఆధ్వర్యంలో పి ఓ లు ప్రహ్లాద, నరసింహారావులు, కోర్టు ప్రాంగణంలో 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కె మేరా కాసిం, జూనియర్ సివిల్ జడ్జ సుమబాల, కల్లూరు ఏసిపి కార్యాలయంలో అనిశెట్టి రఘు, స్థానిక పోలీస్ స్టేషన్ లో సి ఐ టి. శ్రీహరి, తాసిల్దార్ కార్యాలయంలో సత్యనారాయణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, ఎం.వి.ఐ కార్యాలయంలో జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో చిన్ననాగేశ్వరరావు, జల వనరుల శాఖ కార్యాలయంలో సతీష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరసింహ, మదర్ తెరిసా కళాశాలలో చలసాని సాంబశివరావు, ప్రభుత్వ, ప్రైవేటు,కళాశాలలో పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్ లు, స్థానిక క్యాంప్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద, బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద, మున్సిపాలిటీలో 100 అడుగుల జాతీయ జెండా,సత్తుపల్లి శాసన సభ్యురాలు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖలలో త్యాగమూర్తులు అయిన మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, భగత్ సింగ్,మహానుభావులు చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి భారతదేశం బానిస బతుకులు బ్రతికిందని, ఎందరో త్యాగం, ధైర్యం ప్రాణాలను అర్పించి, స్వతంత్రం కోసం పోరాడి సాధించి, మనకు స్వేచ్ఛ జీవితాన్ని అప్పజెప్పినారని అన్నారు. అప్పటినుంచి మన దేశం స్వయంపాలన దిశగా అడుగులు వేసిందని, స్వేచ్ఛ వాయువులను భారతీయులు పిలుస్తున్నారంటే వారి త్యాగ ఫలితమేనని అన్నారు. కొంతలో కొంతైనా వారిని స్ఫూర్తిగా తీసుకొని మా పరిపాలన అందిస్తామని అన్నారు. వారి చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాస్ రావు, ఇమ్మినేని ప్రసాదు,గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, గఫార్, ఆంగోతు రామారావు, రత్తయ్య, దూదిపాళ్ళ రాంబాబు, మందపాటి ముత్తారెడ్డి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం భారతీయ స్టేట్ బ్యాంక్ జిల్లా పరిషత్ శాఖ ఖమ్మం,ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుక ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ ఆవరణలో లోని అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేశారు .అనంతరం భారతీయ స్టేట్ బ్యాంక్, ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం బ్రిటీష్ సామ్రాజ్యా అధికారం నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరుల మహనీయులు తమ ప్రాణాలను లొడ్డి జీవితాలను అర్పించిన మహానుభావుల త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్నాయి జెండా పండుగ, అన్నారు. పంచాయతీరాజ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు మనం బానిసలుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ఎన్నో అవమానాలను అనుభవిస్తూ ఎందరో స్వాతంత్ర్య మహనీయుల త్యాగ ఫలితని మనస్ఫూర్తిని కాపాడుకోవటమే ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రంబరాన్ మనోజ్ కుమార్ బ్యాంకు అధికారులు. బ్యాంకు ఖాతాదారులు,పంచాయతీరాజ్ అధికారులు బ్యాంక్ సిబ్బంది,పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో జాతీయ జెండాను ఎగరవేసిన ఏఈవో హసీనా



**తల్లాడ, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రైతు వేదిక వద్ద గ్రామ విస్తరణ అధికారి హసీనా శుక్రవారం మువెన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో అనేక మంది త్యాగదనులు తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, పులి వెంకట నరసయ్య, కోసూరు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్,హోంగార్డు,మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ మన ఈ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ మన వంతు భాద్యతగా దేశ సేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్,శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## బెటాలియన్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలము నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ కార్యక్రమము శుక్రవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ యన్. పెద్దబాబు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితం, వారు చేసిన కృషి ఫలితమే నేటి స్వతంత్ర భారత దేశమని, వారు కులాలకు మరియు మతాలకు అతియుతంగా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వతంత్ర ఉద్యమములో పాల్గొని మన దేశానికి స్వతంత్రాన్ని తెచ్చిపెట్టారని అటువంటి త్యాగధనుల ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతి ఎస్ డి రంగారెడ్డి, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొనినారు.



## టీడీపీ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

► జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం జిల్లా టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు, స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు,మహనీయులు,తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారని,సేవలను కోనియాడారు, అనంతరం జిల్లా నేతలు వనమా వాసు,కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్,మందడపు సుధాకర్,మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీని ముందుకు తీసుకు వెళ్ళాలని, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు ఆంధ్రాలో భేషుగ్గా పాలిస్తున్నారని, తెలంగాణలో కూడా తెలుగు దేశంపార్టీ బలోపేతం చేసే దిశగా అందరు శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి అప్పారావు, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని,మంద వెంకట నారాయణ,గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, కూచిపూడి జై,మందపల్లి కోటేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ,మల్లెంపాటి లహరిన్ చింతనిప్పు నాగేశ్వరావు, బోయిన వెంకన్న,పద్మనాభుల నారాయణ్ రావు,కర్నాటి అశ్విని కుమార్,కామినేని శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు, తల్లపునేని జయరాం, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది. ఖమ్మం నగర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ దుబ్బాక చందు వారి కుమారుడు చైతన్య,కీర్తి వారి వివాహము శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఆమె వెంట ఏ ఎం సి డైరెక్టర్ వినుకొండ కృష్ణ, మాజీ సర్పంచ్ మందపాటి రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ విజయ నిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42 వా డివిజన్ లో ప్రభుత్వం పాఠశాలలో మరియు నిజాంపేట్ వేప చెట్టు సెంటర్ నందు ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి సమద్,గౌస్, షోకత్, రెహ్మాన్,రషీద్, యాకుబ్,రాంబాబు, నసీమ, పర్వీన్,సమీనా ,అమల,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో భావితరాలను తీర్చిదిద్దినప్పుడే స్వాతంత్ర్యానికి సార్థకత

- ప్రత్యేక అధికారి ఎండి తాజుద్దీన్.



**తల్లాడ, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్):** దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు పోరాట పటిమను, స్ఫూర్తిని ప్రదర్శించారని, వారి అడుగుజాడల్లో నడిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తల్లాడ మండల వ్యవసాయ అధికారి, అన్నారుగూడెం ప్రత్యేక అధికారి ఎండి తాజుద్దీన్ సూచించారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నారుగూడెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. చిన్ననాటి నుండే విద్యార్థులను మంచిగా చదివించి వారికి మహనీయుల గొప్పతనాన్ని వివరించాలని తెలిపారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చదువు ద్వారానే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాన్ని ఆయన కొనియాడారు. అనంతరం గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, రావుల గోపి గౌడ్, పులి వెంకట నరసయ్య, గుమ్మ వలరాజు, కోసూరు వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోపిశెట్టిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు శీలం కోటారెడ్డి



**తల్లాడ, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ):** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, గొల్లగూడెం నాయకులు దుండేటి కేశవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాకు వ్యాపారులు ఆకుల మూర్తి, సురేష్, లక్ష్మీనారాయణ, జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావుల గోపి గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు ఉన్నారు.

## కల్లూరు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్లూరు ఆగస్టు 15 ప్రజాజ్యోతి :**కల్లూరు పట్టణ పరిధిలోని జిల్లా సబ్ కలెక్టర్ డివిజన్ కార్యాలయంలో తొలిసారిగా త్రివర్ణ పతాకం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం పై రెపరెపలాడింది. నూతనంగా ఏర్పడిన కల్లూరు జిల్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ చేతుల మీదగా జెండా ఆవిష్కరణ జరిగింది. కల్లూరు మండలంలో కల్లూరు పోలీస్ స్టేషన్ కల్లూరు మున్సిపాలిటీ లలో పలు అధికార కార్యాలయాల్లో మూడు మూడు రంగుల జెండా రెపరెప ఎగిరింది. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై డి హరిత మున్సిపాలిటీ కార్యాలయం మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ పులి సాంబశివుడు సబ్ డివిజన్ కార్యాలయం జరిగాయి.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయాలి

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఈ దేశాన్ని అప్పులు పాలు చేసి, దేశ సంపద ను తన మిత్రులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా దేశంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ 52 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను సరితా క్లీనిక్ సెంటర్ లో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 68 సంవత్సరాల్లో దేశంలో అన్ని మతాల వారు కలిసి మెలిసి జీవించారు అని, కానీ గత 11 సంవత్సరాలుగా భారత దేశంలో మత ఉన్మాదం పెరిగింది అని,దినికి పూర్తి కారణం బీజేపీ, RSS ఆర్ ఎస్ ఎస్ లే భాధ్యత తీసుకోవాలి అని విమర్శించారు. లక్షల కోట్లు ప్రజల సొమ్మును అతి కారుచౌకగా తన మిత్రులు అంబానీ, అదానీ లకు అప్పజెప్పారు అని తీవ్రంగా దుయ్యబట్టారు. అమెరికా ట్రంప్ కు స్నేహం పేరుతో దేశంలో అమెరికా దేశం భారత్ పై ఆంక్షలు విధించి ,పన్నులు భారాలు వేస్తున్నా మోడీ సైలెంట్ గా వుంటూ సామ్రాజ్యవాదానికి తొత్తుగా మారాడని ఆరోపించారు. ఈ దేశంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని అనుకుంటే వెంటనే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్,సిహెచ్ భద్రం ,ఎస్.కె చిన్న హుస్సేన్ , మల్లికార్జున్ రెడ్డి,సుభాష్, ఎస్.కె షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు పనిచేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.
- జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అదనపు కలెక్టర్.





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన అభయ హస్తం గ్యారెంటీ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం,నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణి వంటి వివిధ కార్యక్రమాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురారి,రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వర్లు, మైస పాపారావు, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, చారి, సీనియర్ జర్నలిస్టు మురళి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్,ఉపాధ్యక్షులు గండారపు రామారావు, ఉపేందర్ , సహాయ కార్యదర్శులు గోసుల నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాస్,భాస్కర్, సభ్యులు నాగేశ్వరరావు, సూర్య బ్యూరో సత్యనారాయణ,జర్నలిస్టులు రమేష్,ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టినరోజులు వేడుకలు



**కల్లూరు ఆగస్టు 15 ప్రజాజ్యోతి :**కల్లూరు పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టినరోజులు వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక అంబేద్కర్ నగర్ వాసి రాచపోలో రాజశేఖర్ మరియు మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు ఆధ్వర్యంలో సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బాణాసంచా మరియు మిఠాయిల పంపిణీ జరిగింది. తమ అభిమాన రాజకీయ నేత పుట్టిన రోజు వేడుక కోసం హైదరాబాదు నుండి కల్లూరు అంబేద్కర్ నగర్ యూత్ నాయకులు రాసపోల్ రాజశేఖర్ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ సీనియర్ నాయకులు రాము ధర్నాసి సంతోష్, అంబేద్కర్ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి ఘన నివాళులు

**కారేపల్లి,ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** గుండెపోటుతో మృతి చెందిన మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ నివాసి జడల వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, ప్రజలు ఘన నివాళులర్పించారు. సింగరేణి(కారేపల్లి)మండల కేంద్రంలోనీ బస్టాండ్ సెంటర్ లో గల జడల కాంప్లెక్స్లో వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రామ సహాయం రఘురాం రెడ్డి,వైరా నియోజకవర్గ శాసనసభ్యుడు రామదాసు నాయక్,ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి,బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు దిండిగాల రాజేందర్, కూరాకుల నాగభూషణం,టీబీజీకేఎస్ నాయకులు జాఫర్ హుస్సేన్ తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు, ఇతర అన్ని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, ప్రజలు సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉద్యమకారుడు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతి చెందిన ఆర్మీ జవాన్ చిత్రపటానికి నివాళులు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం సూర్య తండాకు చెందిన ఆర్మీ జవాన్ భానోత్ అనిల్ ఇటీవల మృతి చెందాడు.ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాత మధు తో పాటు పలువురు అనిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడు అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు వివిధ పార్టీల చెందిన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

- నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమాభివృద్ధి యూనియన్ బాధ్యత
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి
- ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా,ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు జన గణ మన గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి,టిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్,దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు.ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్,కొనుగంటి గోవింద్,మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్,పొన్నెబోయిన పానకాలరావు,నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు,ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి,బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి,అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు వినతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగించుకొని క్యాంపు కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి గిరిజన గురుకుల కళాశాలల్లో ఐఐటి మరియు నీట్ బోధనలో ఉన్న పార్ట్ టైం అధ్యాపకులుకు గత నాలుగు నెలలుగా తమకు రావలసిన వేతనాలు విడుదల కాలేదని దీంతో తమ కుటుంబాలు తాము ఇబ్బంది పడుతున్నామని వినతిపత్రంతో ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఉప ముఖ్యమంత్రి సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణరావు దృష్టికి కూడా తీసుకెళ్లండని సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం గిరిజన ప్రతిభా కళాశాల పార్ట్ టైం అధ్యాపకులు శివశంకరాచారి సత్యనారాయణ వెంకట్ రెడ్డి రమేష్ నాగరాజు దంతెనపల్లి పాల్గొని ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

- రైతు సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం
- దుగ్గినేని శ్రీనివాసరావు



**కారేపల్లి, ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** కారేపల్లిలో సోసైటీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, పాలకవర్గం పాలాభిషేకం నిర్వహించారు. రైతుబంధు, వరిపంటకు బోనస్ అందిస్తూ రైతుకు కొంత అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిరకాలం సీఎం గా ఉండాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు . రైతుకు ఇబ్బంది కల్గకుండా అనేక పథకాలు తీసుకవస్తుందన్నారు. కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ లో ప్రత్యేక సే ల్ పాయింట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సోసైటీ పాలకవర్గం పదవీ కాలంను మరో 6 నెలలు పొండిగించి సీఎం రేవంత్ రెడ్డి రైతు సేవకు అవకాశం కల్పించారన్నారు. దీనికి పాలకవర్గం కృతజ్ఞతలు తెల్పుతుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, తాజుద్దీన్, తొగరు శ్రీను, నూనావత్ సాయికిరణ్, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ల పునరుద్ధరణ చేపిస్తాం

- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.



**కారేపల్లి, ఆగస్టు 15, ప్రజా జ్యోతి:** డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు వరకు గతంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించేందుకు రైల్వే అధికారులతో చర్చిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ఎంపి రఘురాం రెడ్డి శుక్రవారం సింగరేణి మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లలో కొన్ని రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సింగరేణి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ కి వినతి పత్రం ఇచ్చారు. కరోనా కంటే ముందు డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు వరకు కారేపల్లి జంక్షన్ మీదుగా రోజు ఎనిమిది రైళ్లు నడిచేవని, కరోనా సమయంలో ఈ రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ కరోనా తర్వాత కొన్ని రైళ్లను మాత్రమే పునరుద్ధరించి మిగతా రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సురేందర్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ రైల్వే లైన్ లో నడిచే ప్రతి రైలు కూడా అన్ని స్టేషన్లలో ఆగేవని, కానీ ప్రస్తుతం నడిచే రైళ్ళు కారేపల్లి తప్ప మిగతా స్టేషన్లలో ఆగడం లేదని తద్వారా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపి కి వివరించారు.ఈ సమస్యలన్నింటిని రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లి రైళ్ల పునరుద్ధరణ తో పాటు ఈ రైళ్లన్నిటికి డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు మధ్యలో గల అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సందర్శించాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కోరగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు బోర్ర రాజశేఖర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు సురేందర్ మణియర్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి టోనీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఏఎస్ఐ నృద్దీన్ మృతి



**కారేపల్లి,ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రానికి చెందిన ఏఎస్ఐ షేక్ నూరుద్దీన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఖమ్మం జిల్లా కారేపల్లి,కామేపల్లి ఏనుకూరు మండలాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన నూరుద్దీన్ పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా గార్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు.నూరుద్దీన్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న సింగరేణి మండల అధికారులు




**కారేపల్లి,ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న భూక్య సురేష్ లు జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులను అందుకున్నారు.ఖమ్మం పట్టణంలోనీ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మండల వైద్యాధికారి సురేష్ ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఉత్తమ అవార్డు గ్రహీతలు రవీంద్ర ప్రసాద్, సురేష్ ల ను మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ సిబ్బంది అభినందించారు.

## వ్యవసాయ అధికారికి ఉత్తమ అవార్డు



**పాలేరు ఆర్సీ ఆగస్టు 15 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం 79వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా వేడుకల్లో భాగంగా ఖమ్మంలో కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. కూసుమంచి పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ సేవలను రైతులకు సకాలంలో అందించి వారికి మంచి పంటలు పండేలా విధంగా చర్యలు తీసుకుంటున్నందుకుగాను ఉత్తమ అవార్డు వచ్చిందని పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

## మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల మున్నేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దు.అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎగువ నుంచి భారీగా వరద ఉధృతి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు గత వరద అనుభవాలు దృష్టిలో పెట్టుకుని సహాయ చర్యలకు ప్రణాళిక సిద్ధం చేసి సన్నద్ధంగా ఉండాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అడపా అనిల్ చౌదరి




తల్లాడ, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పేద విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను నిర్వహించాలని సూచించారు. స్కూల్ హెడ్ మాస్టర్, పంచాయతీ సెక్రెటరీ, కళ్యాణపు వెంకటయ్య, తోట శ్రీకాంత్, సుందర్ రావు, వీరబాబు, భూషణం, హరీష్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా అనుమోలు స్వాతి



తల్లాడ, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ):తల్లాడ మండలంలోని అంజనాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయురాలు అనుమోలు స్వాతి బ్యాగులు, షూ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, అంజనాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు అనంతరం స్వాతిని ఎంఈఓతో పాటు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్
- ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, తదితర అంశాలపై ఆరా



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :స్థానిక పాలేరు రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్ పాలేరు రిజర్వాయర్ ను శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాలేరు రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ,ఇన్ ఫ్లో ఎంత,ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ , పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఈ.ఎం.వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ వితరణ చేసిన గ్రామస్తులు



కల్లూరు ఆగస్టు 15 ప్రజాజ్యోతి: కల్లూరు మున్సిపాలిటీ లోని కిష్టయ్య బంజర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు స్వచ్ఛందంగా విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పిలుపుమేరకు తన జన్మదినాన్ని భారీ ఖర్చులను నివారించి ఆ ఖర్చుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయాలని పిలుపుమేరకు పాఠశాలలో పంపిణీ చేశారు. బంజర్ లోని విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామదుగుల పురుషోత్తం, జంగం నరసింహారావు, కంభంపాటి పుల్లాచారి, పసుపులేటి శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావుకార్యాలయం నందు స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రముఖులతో కలసి ఖమ్మం మున్సిపల్ మేయర్ నీరజ త్రివర్ణ పతాకం ఎగురవేసి గౌరవ వందనం చేసినారు.పరాయి పాలనలో నలిగిపోతున్న భారతమాత బానిస సంకెళ్లను తెంచడానికి ఎందరో మహనీయులు పోరాటం చేసి 15 ఆగస్టు1947న తెల్లజాతీయులను తరిమివేసి ఎర్రకోటపై మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ ప్రజలకు స్వేచ, స్వతంత్రాలను కల్పించిన రోజు ఈరోజు, ప్రతి భారతీయుడు కుల,మతాలకతితంగా పవిత్రమైన రోజు అని మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్,జిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గప్రసాద్, సాధు రమేష్ రెడ్డి, కొండ బాల కోటేశ్వర్ రావు, కామార్తపు మురళీ,బాలసాని లక్ష్మీనారాయణ,మనుకొండ రాధాకృష్ణ,తుంపల కృష్ణమోహన్ ,నాగళ్ల దీపక్ చౌదరి,బాల గంగాధర్ తిలక్,చోటేబాబా ,ఖాదర్ బాబా,అష్రఫ్, జిల్లా మహిళా అధ్యక్షుకార్యదర్శులు దొబ్బల సౌజన్య, చంద్రిక, కార్మిక సంఘ నాయకులు నరాల మోహన్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



తిరుమలయపాలెం, ఆగస్టు 15, ప్రజా జ్యోతి :మండలవ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను కనులపండుగగా, దేశభక్తి ప్రతిబింబించేలా జరుపుకున్నారు. తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయంలో లూథర్ విల్సన్, ఎం పి డి ఓ కార్యాలయంలో షేక్ సిలర్ సాహెబ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో నా రెడ్డి సీతారాం రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్, వైద్య విధాన పరిషత్ లో మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ డాక్టర్ కృప ఉషశ్రీ, కస్తూరిబాయి పాఠశాలలో కే రమాకుమారి, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ శ్రీనివాస రావు, ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో సంపత్ కుమార్, ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం జాతీయ పథకాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితాన్ని కార్యసిద్ధితో కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని, భారతదేశం అంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వతంత్ర దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని భారతదేశం ప్రజలు అందమైన ప్రశాంతమైన స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ జీవిస్తున్నారంటే స్వతంత్ర సమరయోధులు ప్రాణ త్యాగం వలన మాత్రమే అని, విద్యార్థులు, ప్రజలు వారు త్యాగాన్ని స్మరించు కుంటూ ప్రతి ఒక్కరు దేశ పురోగతికి, సౌభ్రత్వానికి కృషి చేయాలని సూచించారు. సర్వ స్వం అర్పించి మనకు స్వేచ్ఛ కల్పించిన త్యాగదనులకు మనస్పూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తూ దేశానికే అంకితం కావడం లోనే ప్రతి మనిషికి సార్ధకత లభిస్తుందని అన్నారు.ప్రభుత్వ అధికారులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ జిల్లా సంక్షేమ అధికారి అవార్డు అందుకున్న రామ్ గోపాల్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి ఆగష్టు15(ప్రజా జ్యోతి ): ఐ సి డి ఎస్ ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి కీసర రామ్ గోపాల్ రెడ్డి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన రామ్ గోపాల్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నుంచి అవార్డు అందుకున్నారు రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టి కృషితో అవార్డు సాధ్యమైందన్నారు. రాష్ట్రములోనే అంగన్వా డి లబ్ధిదారుల ముఖ గుర్తింపు ప్రక్రియలో ఫేస్ రికగ్నేషన్ సిస్టం లో రెండవ స్థా నంలో ఉందన్నారు. ఈ అవార్డు జిల్లాలో పనిచేస్తున్న అంగన్వాడి సిబ్బంది అం దరికీ వచ్చినట్లుగానే భావిస్తున్నానన్నారు. జిల్లాను ముందంజలో ఉంచడానికి మీరు చేసిన నిరంతర పర్యవేక్షణ, కృషి ప్రశంసనీయమని, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ డిప్యూటీ డిఎం హెచ్ వోగా డాక్టర్ సీతారాం



సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి ) సత్తుపల్లి డివిజన్ ఉత్తమ డిప్యూటీ డిఎం హెచ్ ఓ గా డాక్టర్ సీతారాం ఖమ్మంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, డిప్యూటీ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా పెరేడ్ గ్రౌండ్లో శుక్రవారం అవార్డు అందుకున్నారు. డివిజన్లో టాప్ పర్ఫామెన్స్ ఇచ్చినందుకు ప్రభుత్వ సేవలులో చురుకుగా పాల్గొంటూ, రోగులకు మంచి సేవలు అందించినందుకు, గర్భిణీ స్త్రీలకు, డెలివరీ టైమ్ లో నార్మల్ డెలివరీలు ఎక్కువ ప్రయారిటీ ఇచ్చినందుకు, జాతీయ ప్రోగ్రాం, అంటు వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా జాగ్రత్తలు, ఫ్రైడే డ్రై డే పకడ్బందీగా ఏర్పాటు చేపించడం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలలో చురుగ్గా పాల్గొని, డివిజన్ మొత్తంలో ఎక్కడా లోటు లేకుండా మంచి సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు గుర్తించి, ఈ అవార్డు అందించారని తెలిపారు. మా మెడికల్ సిబ్బంది సపోర్టు తోటే ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇంకా మంచి సేవలు అందిస్తానన్నారు .మెడికల్ సిబ్బంది అందరికీ సపోర్ట్ చేసినందుకు అభినందనలు తెలియజేశారు.

## కూసుమంచి పోలీస్ స్టేషన్ లో జెండాను ఆవిష్కరించిన సీఐ సంజీవ్

పాలేరు ఆర్సీఆగస్టు15 ప్రజా జ్యోతి:ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితం దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, అందరు కలిసి ఐక్యంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి సహకరించాలన్నారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు, శిక్షణ ఎస్ఐ దివ్యశ్రీ, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుల్, హోంగార్డు హాజరైయ్యారు.



# వాడవాడలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**కూసుమంచి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో, వాడవాడల్లో మూడు రంగుల జాతీయ జెండా రెపరెపలాడింది. మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రతి ఆఫీస్ లు, స్కూళ్ళలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కూసుమంచి రెవెన్యూ కార్యాలయం తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు, విద్యాశాఖ ఆఫీస్ లో ఎంఈవో రామాచారి, విద్యుత్ శాఖ ఆఫీస్ లో ఏడీఈ కోక్యనాయక్, డివిజన్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ సతీష్, మండలం అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో రామడుగు వాణి, ఐకేపీ ఆఫీస్ లో ఏపీఎం శ్రీనివాస్ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో త్యాగాలు చేశారని, వారి త్యాగాలను మనం నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, మండల పరిషత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూసుమంచి ఎంపీవో అప్పారావు, ఎంఈవో రామాచారి, ఈసీ కరుణ, ఉద్యోగులు హాజరైయ్యారు.

**››› గ్రామగ్రామాన జెండా పండుగ**

కూసుమంచి మండలంలోని 41 పంచాయతీ కార్యాలయంలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



రైతు వేదికలో ఏఈవోలు, పశువుల వైద్యశాలలో డాక్టర్లు తిరంగ జెండాను ఆవిష్కరించారు.



## పవన్ దేవాన్ష ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి న్యూస్):** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను బీఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి పవన్ దేవాన్ష ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, అన్ని వ్యవస్థలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయగల సత్తా ఉన్న ఏకైక నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర అన్నారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నాగారం ప్రశాంత్, రామకృష్ణ, స్వారోస్ స్టూడెంట్ ప్రెసిడెంట్ మొగిలిపాక నవీన్, ప్రణయ్, శ్రీకాంత్, కిరణ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు పంపిణి చేసిన సీఐ

**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజాజ్యోతి :** కూసుమంచి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కూసుమంచి సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరు చిన్న వయస్సులోనే కష్టపడి చదవాలని, తద్వారా భవిష్యత్ బావుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎస్ఐ నాగరాజు, శిక్షణ ఎస్ఐ దివ్యశ్రీ, ఏఎస్ఐలు పాల్గొన్నారు.



## కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కూసుమంచి జిపిలోని గంగాదేవు చెరువు(అమృత్ సరోవర్) వద్ద అడిషనల్ DRDO శిరీషా శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఓ అప్పారావు, ఇ సి కరుణ, టి ఎ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, ఫీల్డ్ అసిస్టెంట్ తారా చంద్, ఇతర టి ఎ లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కూసుమంచి జి పి సిబ్బంది లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన రామాచారి

**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా బి.వెంకట రామాచారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామాచారి ప్రస్తుతం నేలపట్ల హైస్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది, హెచ్ఎంలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను కూసుమంచి ఎంఈవో గా నియమిస్తూ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.




## అడవి పంది మాంసం పై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్

**ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఫారెస్ట్ అధికారులు.**

**సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో అడవి పంది మాసాన్ని పట్టుకొని వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, బీచ్ ఆఫీసర్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం యాతాలకుంట గ్రామంలో మొడియం నాగరాజు, నాగార్జున రామ కృష్ణ వారి వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు మూడు కేజీల అడవి పంది మాంసం ఉండటంతో స్థానిక ఫారెస్ట్ కార్యాలయానికి తీసుకొచ్చి, పంచనామ జరిపి వారిపై కేసు నమోదు చేశారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరై ఎస్సై వెంకన్న .



**బోనకల్,ఆగస్టు15,(ప్రజాజ్యోతి):** స్థానిక షైన్ హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ పతకాన్ని ఎగురవేశారు, అనంతరం మాట్లాడుతూ మన భారత దేశం గొప్పదని, పిల్లలందరూ కుల, మత బేధం లేకుండా సోదర భావంతో మెలగాలని, దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు,రాబోయే కాలానికి యువత పిల్లలే అని దేశ అభివృద్ధి వారి చేతుల్లోనే ఉందని అన్నారు.పిల్లలు ఎటువంటి వ్యసనాలకు లోనవద్దని, దేశ భక్తిని నర నరాల్లో నింపుకోవాలని అన్నారు.అనంతరం పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, మన దేశం లో, భిన్న కులాలు, భిన్న జాతులు, భిన్న మతాలు ఉన్నాయని, అయినప్పటికి భారతీయులం అందరం కలిసి మెలిసి ఉంటామని, అందరం ఒక్కటే అని అన్నారు...ఈ కార్యక్రమం లో ఎస్సై వెంకన్న కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ ఎ.శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి.నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అలరించిన బాలల ఆటపాటలు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 15, ప్రజాజ్యోతి :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుధారాణి ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫాదర్ థామస్ పాల్ పాల్గొన్నారు. థామస్ పాల్ మాట్లాడుతూ పాఠశాల అధ్యాపకులు చదువుతో పాటు, పిల్లల ప్రతిభను గుర్తిస్తూ వారిలోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. బాలలు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. పిల్లలు దేశభక్తి గీతాలకు, సాంప్రదాయ నృత్యాలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ నృత్యాలు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, దేశభక్తిని పెంపొందించేలా ఉన్నాయి. పిల్లలు ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగుల దుస్తులు ధరించి, జాతీయ జెండాను చేతపట్టుకొని నృత్యాలు చేశారు. ఇవి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరింత ఆనందమయం చేశాయి. ఈ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి, పిల్లల ప్రదర్శనలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు దివ్య, భవాని, సరిత, విక్టోరియా, విష్ణు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోనకల్,ఆగష్టు 15,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని రావినూతల గ్రామంలో గల 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ది 16.08.25 శని వారం నాడు విద్యుత్ ఉపకేంద్రము మరమ్మతులు నిర్వహణ ఉన్నందువల్లన విద్యుత్ ఉపకేంద్రము పరిధిలోని అన్ని గ్రామలో ఉదయం 08:00గంటల నుండి ఉదయం 10:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ టీ.మనోహర్ తెలియజేశారు.

## కాకరవాయి లో ఘనంగా కనకదుర్గమ్మ ఉత్సవాలు

- ఉత్సవాలను ప్రారంభించిన ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్



**తిరులాయ పాలెం, ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కనకదుర్గమ్మ ఉత్సవాలు శుక్రవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో గ్రామంలో ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం ప్రకారం ధర్మకర్త అయిన లక్కరాజు రత్న ప్రసాద్ గ్రామంలో ఉత్సవాలను ప్రారంభిస్తారు. గ్రామంలో మొదటిగా కనక దుర్గమ్మ అమ్మవారికి వారి ఇంటి నుండి బోనం చెల్లించడంతోపాటు గ్రామంలో ప్రదర్శనగా కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకున్న అనంతరం మొదట వేద పండితులు వేదమంత్రాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం చెల్లించిన తర్వాత గ్రామంలోని ప్రజలంతా బోనాలు చెల్లించుకుంటారు అనంతరం వారి కోరికలను తీర్చేందుకు పలు విధాలుగా అమ్మవారిని కొలుస్తారు. అలంకరించిన టాక్టర్లు ఎడ్లబండ్లు అమ్మవారి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు తిరిగిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకుంటారు. ఆలయ నిత్య అర్చకులు శ్రీనివాసచార్యులు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక రెండో అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మున్నేరు నదిలో వినాయక నిమజ్జనం పాయింట్ లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మున్నేరు నదిలో వినాయక నిమజ్జనం పాయింట్ లుగా ఏర్పాటు చేయుటకు పెద్దతండ,ప్రకాష్‌నగర్ వద్ద ప్రాంతాలను అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, గణేష్ నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు,లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేయాలని అన్నారు.గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళ్లు, మెడికల్ క్యాంపులు,ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జూపెడ, లక్ష్మీదేవి పల్లి తండాలో పడకేసిన పారిశుధ్యం

- ► పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా గ్రామం
- ► స్థానిక సంస్థల అదనప కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ హెచ్చరించినా మారని తీరు
- ► డిపిఓ మొక్కుబడిగా గ్రామాల పరిశీలన.





**తిరుమలాయపాలెం, ఆగస్టు 15, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని జూపెడ, లక్ష్మీదేవి పల్లి తండా గ్రామపంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది గ్రామ పురవీధులన్నీ బురదమయంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంగా ఉంటూ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామంలో మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో ముఖ్యంగా లక్ష్మీదేవి పల్లి తండాలో ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా మారి రోడ్డుపైనే నీరు నిలిచి సైడ్ కాలవలలో మట్టి తీపించక గబ్బువాసనలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పారిశుద్ధ్యం లోపించి డెంగు జ్వరం వ్యాపించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనగా ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనప కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ జిల్లా స్థాయి అధికారులంతా సందర్శించి గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పినప్పటికీ పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల గ్రామంలో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. గ్రామాలలో సైడ్ కాలువలలో పూర్తిగా చెత్త చేరి వర్షపు నీరు నిలవడంతో దోమలు వ్యాప్తి చెందుతూ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దోమల నివారణకు చేపట్టవలసిన కనీస రోజు వారి కార్యక్రమాలు చేయట్లేదు వారంలో ఒక్కరోజు శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు కూడా పూర్తిగా నిర్వర్తించట్లేదని ఆరోపిస్తున్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ పూర్తిగా మరిచారు. గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శుల సమయపాలన లేకుండా వస్తూ మధ్యాహ్నానికే ఇంటికి తిరిగి వెళుతున్నారు. జూపెడ గ్రామపంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారై ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురికి కాలువ నీళ్లను సైతం పట్టించుకోకపోవడంతో కార్యదర్శి నిర్లక్ష్యం నిలువుటద్దంలో కనిపిస్తుంది గత నెల రోజుల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా ఉన్నటువంటి ప్రధాన రహదారి వెంట మురికి కాలువ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ వాటర్ రోడ్డుపై ప్రవహిస్తున్న గాని చోద్యం చూస్తూ ఉన్నారే తప్ప ఆ మురుగువాసనను భరిస్తున్న ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు కార్యదర్శుల పనితీరుపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. ఈ రెండు గ్రామపంచాయతీలపై జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశాలత క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం ఇదొక కారణం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనుదీప్ గ్రామాలను సందర్శించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.

## 46 డివిజన్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 46 డివిజన్ జూబ్లీ పుర సారధి నగర్ లలో భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు బూత్ సెంటర్లల లో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. 200 బూత్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రజ్జి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, ఆ స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందాలనే లక్ష్యంతో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ రూపొందినదని తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మన డివిజన్ మీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ స్థాయిలో ప్రతి ప్రాంతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోదర సోదరీమణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, ఏ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి,నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, డివిజన్ పెద్దలు,నాయకులు, కార్యకర్తలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు కలెక్టర్ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్న అధికారులు





**బోనకల్,ఆగష్టు15,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో పలు శాఖల్లో పనిచేస్తున్న అధికారులు వారు అందించిన ఉత్తమ సేవలకు గాను ఉత్తమ అధికారులుగా ఎంపికవడం జరిగింది,జిల్లా కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి చేతుల మీదుగా ప్రతిభ ప్రశంసా పత్రాలను గురువారం ఖమ్మంలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకోవడం జరిగింది,ఉత్తమ తహసిల్దార్ గా మద్దెల రమాదేవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న మంద దానయ్య సూపర్వైజరీ కెడర్ విభాగం నందు ఉత్తమ సూపర్వైజర్ గా ప్రశంస పత్రం అందుకోగా,మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న జ్యోతిర్మయి ఉత్తమ ప్రిన్సిపల్ గా ప్రశంసా పత్రం అందుకున్నారు,వీరితోపాటు స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి అరవింద్ ఉత్తమ కానిస్టేబుల్ గా ప్రతిభా ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకోవడం తమకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు,ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులకు ఆయా శాఖల సిబ్బంది,రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర్యం మన బాధ్యత - డాగుండాల ధాత్రి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక స్వాతంత్ర్యం హక్కు కంటే బాధ్యతను గుర్తు చేస్తుందని యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు.స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగాలని, ప్రతి విద్యార్థి,అధ్యాపకుడు తమ పనులలో నిజాయితీ, నిబద్ధత కలిగియుండటం ద్వారా దేవాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు.కళాశాల మేనేజ్మెంట్ మెంబర్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు. ఈ తరం విద్యార్థుల కృషే వికసిత భారతదేశానికి మార్గదర్శకం చూపుతుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకొని ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని,భవిష్యత్తు మనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు, హెచ్.ఒ.డి.లు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : దాసరి సునీల్ కుమార్



**బోనకల్, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని ప్రధానోపాధ్యాయులు దాసరి సునీల్ కుమార్ అన్నారు, మండలంలోని కలకోట ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల దేవాలయము లాంటిదని, క్రమశిక్షణతో కూడిన చదువు లక్ష్యాన్ని చేరుస్తుందన్నారు, ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు,10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి షేక్ ఆఫ్రిది కి పైడిపల్లి నిర్మల నాగేశ్వరావుల కుమార్తె డాక్టర్ లిఖిత(USA) పది వేలు రూపాయలు అందజేశారు, స్థానిక పంతులమ్మ తోక చిచ్చు సత్య సావిత్రి (పంతులమ్మ )మొదటి స్థానం సాధించిన షేక్ ఆఫ్రిది కి మూడు వేలు రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన యంగల ప్రేమ సంకీర్తన కు రెండు వేలు రూపాయలు, కేఎల్ యూనివర్సిటీ ఆచార్యులు యంగల అమరయ్య అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి వెయ్యి రూపాయలు,ఆంగ్లంలో అత్యధిక మార్కులు సాధించిన ప్రేమ సంకీర్తన కు ఆంగ్ల ఉపాధ్యాయురాలు సంగీత సునీత ప్రోత్సాహంగా వెయ్యి రూపాయలు నగదు పారితోషకం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల పి.జి ప్రధానోపాధ్యాయులు దాసరి సునీల్ కుమార్, ఉపాధ్యాయులు సురేష్ బాబు, షేక్ బ్రహ్మం సాహెబ్, టి.శివనారాయణ, ఉపాధ్యాయినీలు సంగీత సునీత, ఆర్.గంగాభవాని, ఎండి.ఆశ, ఎస్. సరోజ, ఎస్.శేషమ్మ,ఫిజికల్ డైరెక్టర్ గుంటుపల్లి రమాదేవి,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బలుగూరి వెంకమ్మ, మాజీ సర్పంచ్ సాల్మన్, కేఎల్ యూనివర్సిటీ సహాచార్యులు వై.అమరయ్య, ఆర్ఎంపి డాక్టర్ సుధాకర్, సి ఆర్ పి ప్రభాకర్ పలువురు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ముదిగొండ ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా జాన్ పాషా



**ముదిగొండ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి ):** స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు విధి నిర్వహణలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డులకు ఎంపికయ్యారు ఖమ్మంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఈరోజు జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న షేక్ జాన్ పాషా

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.

- **సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.**




**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మ రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శిల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తే అందుకు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, గ్రామాలలో స్థానిక సమస్యలపై నిరంతరం ప్రజల తరపున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండలంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాలు నిర్మించాలని, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయని గుర్తు చేశారు. ప్రస్తుత అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల తరపున పోరాడే, మాట్లాడే స్థితిలో ఆ పార్టీలు లేవని, ఓట్ల రాజకీయాలు మాత్రమే ఆ పార్టీ నిర్వహిస్తాయని, విమర్శించారు. కానీ కమ్యూనిస్టులు పదవి వచ్చినా రాకున్నా ప్రజల పక్షాన నిలబడేది సిపిఎం మాత్రమే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బిక్కసాని గంగాధర్,కర్ణబాబు , గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, శేషయ్య ,నరసింహారావు, నాగేశ్వరరావు, సురేష్, బాబు, వీరారెడ్డి, బాసు నాయక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ స్ఫూర్తి కాపాడాలి ... దయాకర్ రెడ్డి



**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూసుమంచి, ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం మహనీయుల త్యాగ ఫలితమని, ఆ స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎన్నో మైలురాళ్లు సాధించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వేంకటేశ్వర రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ , జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల యొక్క పదవీకాలంను రాష్ట్ర ప్రభుత్వం మరొక ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి కి , ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల కి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం లో చిత్రపటాలకు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర రావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ పునుకోలు రామ బ్రహ్మం, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్ హాస్పిటల్ లో 79 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక టి ఆర్ ఆర్ హాస్పిటల్లో ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం ఆధ్వర్యంలో డాక్టర్ తోట లక్ష్మణ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.తదనంతరం జిల్లా నాయకులు తోట రామారావు మాట్లాడుతూ జీవనోపాధికి మన దేశానికి వచ్చిన బ్రిటిష్ పాల నుండి విముక్తి పొందే దిశగా ఆనాటి ఎందరో మహనీయుల త్యాగ ఫలితం మన భారత స్వాతంత్ర్య దినోత్సవం అని ఈరోజు భారతదేశంలో మనమంతా ఐకమత్యంగా ఉండి మన హక్కులను పరిరక్షించుకుంటు ఆ మహనీయుల త్యాగ ఫలితమేనని వారిని స్మరించుకునే దిశగా భారత పౌరులుగా మనం చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుక సంబరాలకు 79 సంవత్సరాలు అయ్యిందని. ఈ వేడుక సంబరాలు, ఆ మహనీయుల త్యాగ ఫలితం భావితరాలకు నాంది పలికే విధంగా ఉండాలని కొనియాడారు.ఈ వేడుకల కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఆసుపత్రి సిబ్బంది,డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేలపట్ల గ్రామ వాసి కందుల సుధాకర్ కి డాక్టరేట్



**పాలేరు ఆర్సీ ఆగస్టు15 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన కందుల సుధాకర్ కు సమాజం, సాంఘిక సేవలకు సేవరత్న, గౌరవ డాక్టరేట్ లభించింది. సురవం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైద్రాబాద్ లో "త్రోన్ ఆఫ్ గ్రేస్ లాస్ ఏంజెల్ యూఎస్ఏ తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ వారు డాక్టరేట్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కందుల సుధాకర్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడవాలి





**బోనకల్, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పెద్దబీరవల్లి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు 79 వ సంవత్సరం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెండా ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, వారి స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ విద్యార్థులకు తెలియజేశారు,పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ భగత్ సింగ్ అంబేద్కర్ జీవిత చరిత్రలు గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్,రామకృష్ణ,గ్రామ పెద్దలు పెద్దప్రోలు కోటేశ్వరరావు,జర్నలిస్ట్ డేగల వేలాద్రి, గ్రామ దీపిక రాజకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ గోపి లీల,అంగన్వాడీ టీచర్ లు స్వరూప, నాగలక్ష్మి ,ఆశా కార్యకర్తలు రాణి, రమాదేవి తదితరులు ఉన్నారు.